

## బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

**తలకొండపల్లి, జూన్ 8, ప్రభాతవార్త** తలకొండపల్లి మండల కేంద్రంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో శనివారం బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల విద్యాధికారి సర్దార్ నాయక్ ఆధ్వర్యంలో పాఠశాలల ఉపాధ్యాయ బృందం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను ఎందుకు పంపిచాలో ప్రభుత్వ పాఠశాలలకు పంపించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవురుపల్లి ఉపాధాయ బృందం ఝూన్సీరాణి, జిహెచ్ఎం శ్రీమతి జ్యోతిశ్రీ రఘుమారెడ్డి మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం వెంకటయ్య శ్రీమతి సరోజ సిఆర్పిలు శేఖర్ విజయ్ కుమార్ తద్వితరులు పాల్గొన్నారు.

## బడిబాటను విజయవంత చేయాలి ఎండిఒ

**కుల్కచర్ల, జాన్ 8, ప్రభాతవార్త** ఈ నెల 6 నుంచి 19వరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ప్రతి ఉపాధ్యాయుడు పాల్గొని విజయవంతం చేయాలని మండల విదా ్యధికారి హబీబ్ అహ్మద్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ప్రాథమిక, మరియు బాలుర ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ సభ్యులు గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడీడు పిల్లలంతా తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా చొరవ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్పర్సన్ శ్రీమతి రాజమ్మ ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ సిసి వెంకటయ్య ఉపాద్యాయులు పురుషోత్తం నర్సింలు హన్మయ్య మహేష్ లక్ష్మణ్ ప్రవీణ్ కుమార్ చైతన్య సిఆర్పి గంగ నాయక్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద ఆశయాలను ఆచరించాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాదరావు**
**పరిగి నియోజకవర్గ ఇన్‌చార్జి మారుతి కిరణ్ బూనేటి**



వివేకానందుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కుల్కచర్ల, జాన్ 8, ప్రభాతవార్త** స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను ఆచరించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాదరావు, పరిగి నియోజకవర్గ ఇన్‌చార్జి మారుతి కిరణ్ బూనేటి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్పూర్ గ్రామంలో వివేకానంద విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవా లని వారి యొక్క జ్ఞానం అనంతమైనదని ప్రతి ఒక్కరూ వివేకానంద యొక్క సేవా గుణాన్ని దేశంపట్ల అంకితభావాన్ని దేశానికి ఇవ్వడం కానీ దేశం నుంచి ఏదీ ఆశించకూడదని వివేకానంద బోధించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకు లు గణపురం వెంకటయ్యగౌడ్ కాటన్‌పల్లి అంజిలయ్య బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గిరిగంటి కేశవులు మాజీ సర్పంచ్ డాక్టర్ జానకిరామ్ కమ్మరి మోనా చారి బుచ్చయ్య నర్సింలు రాతికింది రాజు మండల ప్రధాన కార్య దర్శులు హనుమంతు వెంకటేష స్థానిక గ్రామస్తులు పూజారి విజయ కుమార్ హోమాల అనంతయ్య మల్లేశం కాకి బుచ్చయ్య ఉప్పు శివకుమార్ ప్రభాకర్ అమర్ సదానంద్ ముసలి బాపులింగ గోపాల్ గుండా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డికి సన్మానం

**నందిగామ, జాన్ 8, ప్రభాతవార్త** మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో గెలుపొందిన నాగర కుంట నవీన్ కుమార్‌రెడ్డిని రైల్వే సౌత్ సెంట్రల్ సభ్యుడు డాక్టర్ చంద్రశేకర్‌గౌడ్ సన్మానించారు. ఈ సం దర్భంగా పూల బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. శనివారం నందిగామ మండల మొదల్లగూడెంలో ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ గెలుపుతో బిఆర్ఎస్ కార్యకర్తల్లో నూత నోత్తేజం వచ్చిందన్నారు. కారువు జిల్లాగా వలసల జిల్లాగా కూలీల జిల్లాగా పేరొందిన వెకకబడిన మహబూబ్‌నగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పాలమూరుకు వన్నె తేవాలని ఆకాంక్షించారు.




ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న చంద్రశేఖర్‌గౌడ్

## అట్టహాసంగా ప్రారంభమైన ఆటా వేడుకలు

**సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహారెడ్డి**

**కడ్తాల్, జూన్ 08 ప్రభాతవార్త :** అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో అమెరికా జార్జియా, అట్లాంటా వేదికగా జరుగుతున్న 18వ ఆటా 2024 వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యా యని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మి నర్సింహారెడ్డి తెలిపారు. ఈనెల 7,8,9 మూడు రోజుల పాటు ఈ కార్యక్రమాలు జరగనున్నట్లు తెలిపారు. ప్రవాస భారతీయులు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిపే ఆటా వేడుకలలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారని తెలిపారు. ఆటా 2024 అధ్యక్షురాలు మధు బొమ్మినేని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖుల సాహిత్య కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయని లక్ష్మి నర్సింహారెడ్డి తెలిపారు. ఆటా వేడుకలలో తెలుగు రాష్ట్రాలలో మన సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఆటా ప్రతినిధులు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అమెరికాలో నివసించే తెలుగు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మరియు వ్యాపార రంగానికి సంబంధించిన పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా వివిధ గ్రామాల నుండి స్థిరపడిన ప్రవాస భారతీయులు సొంత ప్రాంతాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, నిరుపేదలకు చేయూతనందించాలని ఆటా ప్రతినిధులను ఈ వేడుకల ద్వారా కోరినట్లు లక్ష్మి నర్సింహారెడ్డి తెలిపారు. ఆటా వేడుకలలో పాల్గొనడానికి అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆటా ప్రతినిధులు కిశోర్ గూడూరు, జయంత్ చల్ల, సుభాష్ కట్టెగుమ్మల, లక్ష్మణ్ గూడూరు, ఆలే రామకృష్ణ, కిరణ్ గూడూరు, అనిల్ బోధిరెడ్డి పాల్గొన్నారు.



ఆట వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి

# బీజాపూర్ రహదారిపై మురుగునీరు పరవళ్లు

### అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకునే నాధుడు కరువు

**మొయినాబాద్, జాన్ 8, ప్రభాతవార్త** మొయినాబాద్ మండల అధికారుల నిర్లక్ష్యంతో బీజాపూర్ జాతీయ రహదారిపై మొయినాబాద్ ప్రాంత మురుగునీరు అంతా రహదారిపై పరవళ్ల తొక్కుతుంది. అయినా మురుగునీరు పరుగులు తీస్తుంటే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బం దులు కలుగుతున్నా ప్రమాదాలకు అడ్డగా మారినా కనీసం అధికారులు అక్కడికి వచ్చిచూడకుండా పలుమార్లు వెళ్లి అధికా రులను కలిసి విన్నవించిన ఇప్పటివరకు సమస్యకు పరిష్కార మార్గం మాత్రం చూపలేకపోయారు. మండలంలోని మెథడ్ ఈస్ట్ ఎమ్మార్సీ హెచ్ స్కూల్ ఎదురుగా ఆంజనేయ దేవి గార్డెన్ దాటిన తరువాత గతంలో అండర్ డ్రైనేజీపైపులను వేసినా అది పనికి రాకుండా అడ్డదిడ్డంగా వేసి బిల్లులు దులుపుకున్న కొంతమంది కాంట్రాక్టర్లు వచ్చే మురుగునీరు మోరీ లోకి పోకుండా పక్కను ఉన్నటువంటి మెథడిస్ట్ సిలువ ప్రార్థన స్థలంలో చెరువుల మురుగునీరు చేరుతుంది. దీంతో వారు అక్కడ ఉన్న స్థలాన్ని శుభ్రపరచుకుని వేసవిలో కంచ వేసుకోగా ఆ మురుగునీరు ఇప్పుడు రహదారిపైకి ఎక్కింది. గత కొన్ని రోజులుగా అధికారులకు విన్నవిస్తుంటే రాధాస్వామి సత్సంగ్ వారువారి గేటు ముందు నుంచి తీసుకువెళ్లడానికి అనుమతించడం లేదంటూ ఫలోబాలు పలికారు. తప్పా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. కానీ అక్కడ ఉన్నటువంటి స్థానికులు ప్రయాణికులు అక్కడ ఉన్నవారిని ఏంటి ఈ దుస్థితి అని ప్రశ్నిస్తుంటే మేము ఇక్కడి నుంచి అండర్ డ్రైనేజీ తీసుకెళ్లడానికి ఎలాంటి అభ్యంతరం లేదని అక్కడున్నటువంటి సిబ్బంది చెప్తున్నారు. కానీ ఎంత చెప్పినా కొన్ని సంవత్సరాల తరబడి ఈ సమస్యను పరిష్కరించాలని పలుమార్లు విన్నవించినా పెడచెవునపెడుతున్న అధికారులను చూసి వారి నిర్లక్ష్యంతోనే ఈ దారుణమని ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయో ఈ రహదారిపై మురుగునీరు పారుతుంటే బైకులు కార్లు హెవీ వెహికల్ వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగితే అదికారులే దీనికి బాధ్యత వహించాలని స్థానికులు ప్రయాణికులు వాపోతున్నారు.



రోడ్డుపై నుంచి పారుతున్న మురుగునీరు



పూడూరు మండలం తిర్మలాపూర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎంఇఓ హరిశ్చంద్ర, మాజీ సర్పంచ్ పెంటయ్య. గ్రామస్తులు తదితరులు

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

**మండల విద్యాధికారి హరిశ్చంద్ర**

**పూడూరు, జూన్ 8, ప్రభాతవార్త :** ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని మండల విద్యాధికారి హరిశ్చంద్ర పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం పూడూరు మండలం పరిధిలోని తిర్మలాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల అద్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు మీడియం అందుబాటులో ఉందని, శిక్షణ పొందిన ఉపాధ్యాయులతోపాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం అందజేయడం జరుగుతుందని వివరించారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటయ్య, మన్నెగూడ కాంప్లెక్స్ హెచ్ఎం రత్న, ప్రధానోపాధ్యాయులు మహేందర్‌గౌడ్, గ్రామ పెద్దలు రాము తదితరులు పాల్గొన్నారు.

## రాయిలాపూర్‌లో మొక్కలు నాటిన మాజీ సర్పంచ్



మొక్కలు నాటుతున్న మాజీ సర్పంచ్ నర్మదా గోపాల్‌రెడ్డి తదితరులు

**మేడ్చల్, జూన్ 8. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ నర్మదా గోపాల్‌రెడ్డి దంపతుల పెండ్లి రోజు సందర్భంగా శనివారం గ్రామ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం గ్రామ అంగన్‌వాడి కేంద్రంలోని చిన్నారులకు, గర్భిణీలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వరూప, అంగన్‌వాటి టీచర్ రాధిక, స్థానికులు రామచంద్రారెడ్డి, అంతిరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యను అందుకుందాం

**-మిర్జాపూర్(బి) బడిబాటలో ఎంఈఓ మారుతి రాథోడ్**



మిర్జాపూర్(బి)లో బడిబాటలో పాల్గొన్న ఎంఈఓ మారుతి రాథోడ్

**న్యాల్‌కల్, జూన్ 8, ప్రభాతవార్త:** బడి ఈడు గల ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అందుకోవాల్సిన అవసరం ఉందని ఎంఈఓ మారుతి రాథోడ్ అన్నారు. శనివారం మండలంలోని మిర్జాపూర్(బి) గ్రామంలో నిర్వహించిన బడిబాటలో ఉపాధ్యాయులతో కలిసి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మారుతి రాథోడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పస్తకాలు, 2 జతల ఏకరూప దుస్తువులు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు. తల్లి దండ్రులు తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కడపల్ ప్రాథమిక పాఠశాలలో బడిబాట

**సిర్గాపూర్, జూన్ 8, ప్రభాతవార్త:** మండలంలోని కడపల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమయ్య ఆధ్వర్యంలో శనివారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గ్రామస్థులతో కలిసి గ్రామంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ చిన్నారులను విద్యను ఆర్జించేందుకు పంపాలని, విద్యార్థులకు ఉచితంగా పాఠ్య, నోటు పుస్తకాలు, మధ్యాహ్నం భోజనం, 2 జతల ఏకరూప దుస్తువులు అందిస్తున్నామని తల్లిదండ్రులకు సూచించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు సైతం అందుబాటులో ఉన్నాయన్నారు. నాణ్యమైన విద్యను అందుకునేందుకు ప్రతి తల్లిదండ్రులు తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలకే పంపాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు ధర్మేంద్ర, శివకుమార్ తదితరులు ఉన్నారు.

## సున్నంబట్టి తండాలో నీటి ఎద్దడి

**జహీరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండల పరిధిలోని సున్నంబట్టి తండాలో తాగునీటి కట కట్టతో తమ గొంతులను తడార్చుకోలేపోతున్నామని తండా వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తాగు నీటి ఎద్దడిని పరిష్కరించాలని పలు మార్లు అధికారులు, పాలకుల దృష్టికి తీసుకుపోయినా పరిష్కరించేందుకు చొరవ చూపడం లేదని విచారం వ్యక్తం చేశారు. బిందుడు నీళ్ల కోసం గంటల తరబడి నల్లాల వద్ద వేచి ఉండాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామానికి సరఫరా అయ్యే నల్లా నరు సక్రమంగా రావడం లేదని, నల్లాల వద్ద గంటల కొద్ది బిందెడు నీళ్లు నింపుకునేందుకు పాట్లు పడాల్సి వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తండాలో నీటి ఎద్దడిని తీర్చాలని డిమాండ్ చేస్తున్నారు.

## పంపిణికి సిద్ధంగా ఏకరూప దుస్తువులు : డిపిపి జయశ్రీ

**మనూర్, జూన్ 8, ప్రభాతవార్త:** మనూర్, నాగల్‌గిద్ద మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తువులు పంపిణికి సిద్ధంగా ఉన్నాయని డిపిఎం జయశ్రీ అన్నారు. శనివారం మండల కేంద్రమైన మనూర్‌లోని మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని జయశ్రీ పరిశీలించారు. కేంద్రంలో విద్యార్థులకు అందించేందు సిద్ధంగా ఉన్న దుస్తువులను జయశ్రీ పరిశీలించారు. ఏపిఎం వంశీకృష్ణ, నాగలగిద్ద ఏపిఎం అనంతయ్య, సిసిలు రాములు, సంగయ్య, నాగమణి, తుకారాం, జయప్ప, సాయిలు పాల్గొన్నారు.

## తెల్లరేషన్‌కార్డు దారులు విద్యుత్ బిల్లు చెల్లించకండి

**ఘట్‌కేసర్, జూన్ 8, ప్రభాతవార్త:** గృహజ్యోతి పథకం కింద ధరఖాస్తు చేసుకున్న తెల్లరేషన్‌కార్డు కల్గి ఉన్న వారు 200 యూనిట్ల లోపు వినియోగదారులు జీరో బిల్లు రాకపోయినా విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లు కోసం ధరఖాస్తు చేసుకున్న వినియోగదారులకు 200 లోపు యూనిట్ల విద్యుత్ వాడిన వారు బిల్లు వస్తే చెల్లించకూడదని విద్యుత్ అధికారులతో చర్చించి ఈవిషయాన్ని ధృవీకరిస్తున్నట్లు తెలిపారు. ఈవిషయంలో వినియోగదారులు ఏలాంటి ఆందోళన చెందకూడదని కొందరు అమాయక ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసుయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సాయిగీతాశ్రమంలో అస్తమా నివారణ మందు పంపిణీ



కండ్లకోయ సాయిగీత ఆశ్రమంలో అస్తమా నివారణ మందును పంపిణీ చేస్తున్న ఆశ్రమ సేవకులు

**మేడ్చల్, జూన్ 8. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని గండ్లకోయ గ్రామ శివారులో గల సాయిగీత ఆశ్రమంలో శనివారం అస్తమా రోగులకు ఆయుర్వేద మందును ఉచితంగా పంపిణీ చేశారు. ఆశ్రమ వ్యవస్థాపకులు సాయి కుమార్ బాబా ఆద్వర్యంలో మృగశిర కార్తె సందర్భంగా ఉదయం నుంచి రాత్రి వరకు 480 మందికి అస్తమా నివారణ మందను ఆశ్రమ సేవకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ట్రెజరర్ యశోదమ్మ, సేవకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి

**-బడిబాటలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



దామదర్‌గిద్దలో బడిబాటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నాగల్‌గిద్ద, జూన్ 8, ప్రభాతవార్త:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యను విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని దామరగిద్దలో నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య ప్రతి ఒక్కరికి అవసరమని, విద్య ఉంటేనే సమాజం గుర్తిస్తుందని, ఎక్కడైనా బతకగలం అన్న ధైర్యం వస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు విద్యను అందిస్తారని, విద్యార్థులకు ఉచితంగా పాఠ్య, నోటు పుస్తకాలు, 2 జతల ఏకరూప దుస్తువులు, ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తోందని గుర్తు చేశారు. ప్రయివేటు పాఠశాలల్లో అధిక ఫీజులు కట్టి ఆర్థికంగా ఇబ్బందులు పడవద్దని తల్లిదండ్రులకు సూచించారు. విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. 5 ఏండ్ల తన పదవి కాలంలో నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఒక మోడల్‌గా చేయాలనే తలంపు ఉందని, అందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకరించాలని సూచించారు. పెళ్లికి ఎందుకు తొందర చదివించండి ముందర అనే స్లోగన్‌తో ముందుకు సాగాలని నాయకులకు, అధికారులకు సూచించారు. ఆడపిల్లలను బాగా చదివించాలని, తొందర పడి పెళ్లిళ్లు చేయవద్దని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు సంగన్న, రామచందర్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, బెల్లాపూర్ మాజీ సర్పంచ్‌లు దిగంబర్‌రెడ్డి, సంజీవరెడ్డి, పాషా, ఎంపిపి జయక్ష మోహన్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చౌటకూరు జడ్పీహెచ్ఎస్‌లో బడిబాట



చౌటకూరులో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

**చౌటకూరు, జూన్ 8, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రయివేటు పాఠశాలలకు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను సంప్రదించి ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రయివేటు పాఠశాలకు పంపవద్దని, ప్రభుత్వ పాఠశాలలో ఉచిన నోటు, పాఠ్యపుస్తకాలు, 2 జతల ఏకరూప దుస్తువులు, మధ్యాహ్న భోజనం అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని సూచించారు. ఉపాధ్యాయుల సూచనలను పలువురు తల్లిదండ్రులు ఆకర్షితులపై తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు సై అన్నట్లు తెలిసింది.

## ఖాళీగా ఉన్న బయాలోజికల్ పోస్టును భర్తీ చేయండి

**కొండపాక, జూన 8, ప్రభాతవార్త** పాఠశాలలు పునర్ ప్రారంభం అవుతున్న సందర్భంగా లకుడారం ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న బయాలజీ సబెక్ట్‌ను బోధించడానికి ఉపాధ్యాయున్ని నియమించేలా చర్యలు తీసుకొవాలని బిసి జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంటా నర్సారెడ్డిని కోరుతు వినతి పత్రం అందించారు. ఇందుకు నర్సారడ్డి స్పందించి డిఈఓ శ్రీనివాస్‌రెడ్డికి ఫోన్ చేసి విషయం వివరించగా సానుకూలంగా స్పందించినట్లు అయన తెలిపారు.

## ఆకస్మికంగా పాడి ఆవు మృతి

**ఉపాధి కోల్పోయిన రైతు నారాయణ**

**కేశంపేట,, జాన్ 8, ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామానికి చెందిన వడ్ల నారాయణ చారి పాడి ఆవు మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం తన పాడిఆవును వ్యవసాయ పొలం వద్దకట్టేసి వచ్చాడు. ఆదివారం ఉదయం పాలు పితకడానికి వెళ్లిన నారాయణ చారికి తన పాడిఆవు మృతి చెంది ఉన్నది. మృతి చెందిన ఆవును చూపి రైతు లబోదిలోమన్నాడు. పాడిపై జీవనం సాగిస్తున్న తనకు ఉపాధి కోల్పోయానని కన్నీరు మున్నిరయ్యారు. దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని వేడు కుంటున్నారు.



## అంత్యక్రియలకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం అందజేత



**కేశంపేట,, జాన్ 8, ప్రభాతవార్త** మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన మాల మణెమ్మ శనివారం మృతి చెందింది. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మానవతా దృక్పథంతో స్పందించి మృతురాలి కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇబ్రహీం ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజమార్గం : న్యాయమూర్తి జనార్దన్



లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న న్యాయమూర్తి జనార్ధన్

**కొడంగల్, జూన్ 8ప్రభాతవార్త** రాజీమార్గమే.. రాజమార్గంగా కేసులను పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి జనార్దన్ అన్నారు. శనివారం స్దానిక మున్సిఫ్ కోర్టులో మెగాలోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతు సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. చిన్న చిన్న తగాదాలు, మనస్పర్ధలతో కారణంగా కేసులతో పోలీస్‌స్టేషన్‌లు, కోర్టుల చుట్టూ తిరుగుతు విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా రాజీమార్గమే రాజమార్గమని ఇందులో రాజీ పడడంతో ఇద్దరు వ్యక్తులు ఒకే సారి గెలిచినట్లు అని తెలిపారు. తెలిసి తెలియక చేసిన కొన్ని తప్పుల వల్ల కోర్టుకు వచ్చే వారికి లోక్ అదాలత్‌తో న్యాయం జరుగుతుందని వివరించారు. కాగా శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌తో 27 క్రిమినల్ కేసులు, 282 విద్యుత్ కేసులు, 59 డ్రంక్ అండ్ డ్రేవ్ కేసులు, 14 లైసెన్స్ కేసులు, 9 ఎక్సైజ్ కేసులు పరిష్కరమైనట్లు వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు వెంకటయ్యగౌడ్, కృష్ణయ్య, పీపీ యాదయ్య, సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై భరత్‌రెడ్డి, లోక్ అదాలత్ సిబ్బంది పకీరప్ప, దస్తప్ప పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్‌లో మహిళ అదృశ్యం

**ఘట్‌కేసర్, జూన్ 8, ప్రభాతవార్త:** ఆసుపత్రికి వెళ్లిన ఓమహిళ అదృశ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ బ్రూక్‌బాండ్ కాలనీకి చెందిన రయిసాబేగం (38) గురువారం ఉదయం 9 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు అంతటా వెతికినా ఆమె ఆచూకి లభించకపోవడంతో ఆమె మేనమామ ఖదీర్‌బాషా శనివారం ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రయిసాబేగం గత కొంతకాలంగా మానసికస్థితి బాగా లేదని సంవత్సరం క్రితం ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇప్పుడే కోలుకుంటుందని తెలిపారు. ఈమేరకు మహిళ మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ రామునాయక్ తెలిపారు.

## మోదీ, ఈటల ప్రమాణ స్వీకారానికి ఎంపిపి



ఢిల్లీలో ఎంపీ రాజేందర్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జూన్ 8, ప్రభాతవార్త:** ఢిల్లీలో ఆదివారం జరుగనున్న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ల ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొనేందుకు ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఢిల్లీ వెళ్లారు. నరేంద్రమోదీ మూడవసారి ప్రధానమంత్రిగా ఆదివారం ప్రమాణ స్వీకార ం చేయనుండటంతో ఎంపిపి ఢిల్లీ వెళ్లి బస చేశారు. ఈమేరకు శనివారం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజే oదర్‌ను ఢిల్లీలో కలిసి పుష్పగుచ్చం అందజేసి కేంద్రమంత్రి వర్గంలో స్థానం కల్గించాలని ఆశించారు. గత పదేళ్లలో మోదీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో లబ్దిపొందిన ప్రజలు మరోసారి మోదీకి అధికారం ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఎన్‌డిఏ సర్కార్ పేదలు, మహిళలు, యువత, రైతులు, పీడిత, వంచిత ప్రజల సేవకు కంకణమద్దమై ఉంటుందని దేశ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తుందని ఎంపిపి పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు ఆచారీ, గొంగళ్ల బాలేశ్‌లు ఎంపిపి వెంట ఉన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

**గోశాలకు తరలింపు..కేసు నమోదు**

**ఘట్‌కేసర్, జూన్ 8, ప్రభాతవార్త:** అక్రమంగా పశువులను తరలిస్తుండగా పట్టుకొని స్వాధీనం చేసుకున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఘట్‌కేసర్ మండలం అవుషాపూర్ కేపాల్ వద్ద బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద శనివారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. బీబీనగర్ మండలం కొండమడుగు నుంచి అశోక్ లేఏలాండ్ వాహనంలో మూడు బర్రెలను తలిస్తుండగా పోలీసులు ఆపి పట్టుకొని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. రామన్నపేట్‌కు చెందిన మహమ్మద్ ఇస్మాయిల్ గెదెలకు కనీస అవసరాలు లేకుండా అతి క్రూరంగా తాళ్లతో కట్టి వాహనంలో సంగారెడ్డికి తరలిస్తున్నాడు. అతని వద్ద ఏలాంటి పత్రాలు లేకపోవడంతో గెదెలను స్వాధీనం చేసుకొని హైదరాబాద్ జియాగూడలోని గోశాలకు తరలించి పశువులను తరలిస్తున్న అశోక్‌లేలాండ్ వాహనం సీజ్ చేసి బర్రెలను తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న పశువుల వాహనం

